## క్లుప్తంగా

### కొండలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

గుడ్లవల్లేరు: శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులను చెల్లించుకునేందుకు ఆలయంలో ఆదివారం క్యూలైనుల్లో భక్తులు అధికసంఖ్యలో బారులు తీరారు. అమ్మవారికి మహిళా భక్తులు పాల పొంగళ్లను సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి తగు ఏర్పాట్లు చేశారు.

### అగ్ని బాధిత కుటుంబానికి సాయం

ముదినేపల్లి రూరల్: అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి స్థానిక వైద్యుడు అంబుల మనోజ్ ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని గురజకు చెందిన వంగర రఘు ఇల్లు ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదంలో రఘు కుటుంబం సర్వస్వం కోల్పోయింది. విషయం తెలుసుకున్న డాక్టర్ మనోజ్ ఆదివారం రూ.5 వేల నగదు, నిత్యావసర వస్తువులు, గ్యాస్ స్టవ్ అందజేశారు. గ్రామానికి చెందిన షేక్ జిలానీ రూ.2 వేల ఆర్థిక సాయం అందించారు.

### ఘనంగా లక్ష్మీ గణపతి హోమం



గుడివాడటౌన్: స్థానిక మెయిన్‌రోడ్‌లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో లక్ష్మీ గణపతి హోమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన 72 మంది దంపతులు ఈ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, స్వామి వారి నిండు దీవెనలు ప్రజలపై ఉండాలని ఈ హోమం నిర్వహించినట్లు ఆలయ ఈఓ వీడీడీ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### కోడి పందేల శిబిరంపై దాడి

కూచిపూడి(మొవ్వ): మొవ్వ మండలంలోని భట్ల పెనుమర్రు గ్రామ శివారులోని ఓ డొంకలో జరుగుతున్న కోడి పందేల శిబిరంపై ఆదివారం దాడి చేసి పది మందిని అదుపులోకి తీసుకున్నట్లు కూచిపూడి ఎస్ఐ డీ సందీప్ తెలిపారు. వీరితో పాటు రెండు కోడి పుంజులు, రూ.20,440 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి మొవ్వ కోర్టుకి హాజరు పరచనున్నట్లు వెల్లడించారు. కూచిపూడి స్టేషన్ పరిధిలోని 21 గ్రామాల్లో ఎక్కడైనా జూద క్రీడలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పల్పడితే 9440796473కు సమాచారం ఇవ్వాలని కోరారు.

### డీటీ రాంబాబుకు ఉద్యోగోన్నతి



కైకలూరు (కలిదిండి): డెప్యూటి తహసీల్దారుగా కలిదిండి రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆర్.రాంబాబుకు తహసీల్దారుగా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి నుంచి నియామక ఉత్తర్వులు అందాయి. ఆయన ముందుగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు కార్యాలయంలో సెక్షన్ సూపరింటెండెంట్‌గా విధుల్లో చేరనున్నారు. గతంలో కైకలూరు, కలిదిండి, మండవల్లి మండలాల్లో ఆర్ఐ, డీటీగా పనిచేశారు. కలిదిండి కార్యాలయంలో సిబ్బంది ఆదివారం ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

# జగనన్నే మన అందరి భవిష్యత్తు

- కొనసాగుతున్న 'జగనన్నే మా భవిష్యత్తు'
- ప్రజాభిప్రాయం సేకరిస్తున్న నాయకులు

కైకలూరు: వైఎస్సార్ సీపీ పిలుపు మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మూడో రోజు దిగ్విజయంగా కొనసాగింది. కైకలూరు మండలం ఆలపాడు, పందిరిపల్లిగూడెం, శృంగవరప్పాడు, గుమ్మళ్ళపాడు, వింజరం, తామరకొల్లు, వేమవరప్పాడు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, రాష్ట్ర వడ్డీలు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సైదు గాయత్రీ సంతోషి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొల్లేరు గ్రామాల్లో ప్రజలు ఆత్మీయంగా పలకరించారు. ఇంటి తలుపు, మొబైల్ ఫోన్‌కు వైఎస్ జగన్ ఫొటోను గృహసారథులు, వలంటీర్లు అంటించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు కొనియాడుతున్నారన్నారు. ఈ నెల 14 వరకు జరిగే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రతీ ఇంటికి తీసుకువెళ్ళాల్సిన బాధ్యత గృహసారథులు, సచివాల కన్వీనర్లు, వలంటీర్లు దిగ్విజయం చేయాలన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలో అణగదొక్కబడిన నాకు వైఎస్సార్‌సీపీలో చేర్చుకుని ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టిన సీఎం జగన్‌కు కృతజ్ఞత తెలుపుతున్నానన్నారు. వడ్డీలు కార్పొరేషన్ చైర్‌పర్సన్ గాయత్రీ సంతోషి మాట్లాడుతూ కొల్లేరు ప్రజలకు సీఎం జగన్ ఎప్పుడు అండగా నిలుస్తారన్నారు. బీసీలంటే బ్యాక్ వార్డ్ కాదని బ్యాక్ బోన్ అని కార్పొరేషన్ పదవులు కేటాయించారన్నారు. రానున్న రోజుల్లో కొల్లేరు ప్రజలందరూ పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించాలని కోరారు. గుమ్మళ్లపాడు గ్రామంలో భారతరాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు నివాళి అర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ అడవి కృష్ణ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, సర్పంచ్‌లు కొప్పుల కృష్ణకుమారి, సైదు వెంకటేశ్వరరావు, బలే వెంకటరమణ, ఘంటసాల భాగ్యలక్ష్మి, ధర్మరాజుల నాగమ్మ, జయమంగళ కాసులు, నున్న రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు ఘంటసాల నాగమణి, బలే నరసింహారావు, బోడావుల తిరుపతిరాజు, నాయకులు ఘంటసాల జగన్నాథం, బలే సముద్రుడు, ఘంటసాల సీతారామాంజనేయులు, కొయ్యి గంగయ్య, పడమటి శేషావతారం, శాఖమూరి రాజా, పెనుమాల అంబేడ్కర్, బోడావుల వెంకటప్పయ్య, ఉలిసి సత్యనారాయణ, జాజుల రాజు, సోబుల సత్యనారాయణ, కూర్మ నెహిమియా పాల్గొన్నారు. కైకలూరులో ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరుగుతోంది.



పందిరిపల్లిగూడెంలో పాల్గొన్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ, నాయకులు



మంటాడలో ఓ ఇంటికి స్టిక్కర్లు అతికిస్తున్న పార్టీ నేతలు



పామర్రులో ప్రజాభిప్రాయం సేకరిస్తున్న పార్టీ నాయకులు

పామర్రు: నియోజకవర్గాల్లో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం కొనసాగుతోంది. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికీ వెళ్లి 'మానమ్మకం నువ్వే జగన్' కరపత్రాలను మూడో రోజు ఆదివారం పంపిణీ చేశారు. పామర్రులో ప్రజా మద్దతు పుస్తకంలోని ప్రశ్నలను అడిగి ప్రత్యేక మైన పీపుల్స్ సర్వేతో అట్టహాసంగా 'జగనన్నే మా భవిష్యత్తు' స్టిక్కర్లను ఇంటి తలుపులపై, సెల్ ఫోన్లపై అతికించారు. చివరగా ప్రజలు జగనన్నకు తమ మద్దతును తెలిపేందుకు 92980 82960 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరుతున్నారు. సర్వేకు అపూర్వ స్పందన వస్తోందని పార్టీనాయకులు తెలుపుతున్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ధనాల కృపావతి, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, మండల రైతు సలహా మండలి అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, వార్డు మెంబరు కూతాడి లక్ష్మీ శశిరేఖ, పార్టీనాయకులు బి.అప్పిరెడ్డి, ధనాల నాగేంద్ర, ధనాల చిన్న, గృహ సారథులు ఆరేపల్లి రాంబాబు, అబ్దుల్ బాజానీ, కుంభారవి, వలంటీర్లు ఆరేపల్లి విజయలక్ష్మీ, పరసా అనిత పాల్గొన్నారు.

పామర్రు(పమిడిముక్కల): మండలంలోని తాడంకి రెడ్డిపాలెంలో ఆదివారం జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. జగనన్న ప్రభుత్వం, గత టీడీపీ ప్రభుత్వానికి గల తేడాలను ప్రజలకు తెలియజేశారు. వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమం తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు కొల్లిరాము, బోయి అసిరయ్య, మండల సోషల్‌మీడియా కో కన్వీనర్ కూచిపూడి రాంబాబు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పామర్రు (తోట్లవల్లూరు): మండలంలోని ఐలూరు సచివాలయం పరిధిలోని గుర్విందపల్లి గ్రామంలో 'జగనన్నతోనే మా భవిష్యత్తు' కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రానున్నకాలంలో మరలా జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలందరు ఆశీర్వదించి సీఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, గుర్విందపల్లి సర్పంచ్ ఉమ్మడిశెట్టి ఉదయ్ భాస్కర్, మండల పార్టీనాయకులు దేవరపల్లి చంద్రశేఖర్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలెంటీర్స్, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గుర్విందపల్లి గ్రామంలో కరపత్రాలను అందిస్తున్న పార్టీనాయకులు

**చావలిపాడులో జగనన్నే మా భవిష్యత్**

మండవల్లి: మండలంలోని చావలిపాడు గ్రామంలో ఆదివారం 'జగనన్నే మా భవిష్యత్– మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం సర్పంచ్ తలారి ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమ ఉద్దేశం వివరించి జగనన్నకు మద్దతు కోరారు. కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

గుడివాడటౌన్:నందివాడ మండలం కుదరవల్లి గ్రామంలో ఆదివారం 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో గృహసారథులు, కన్వీనర్లు నిర్వహించారు. ఇంటింటికీ తిరిగారు. గత ప్రభుత్వానికి, ఇప్పటికే ఉన్న వ్యత్యాసాన్ని అడిగి తెలుసుకున్నారు. జగనన్న పాలనపై తమకు నమ్మకం ఉందని పూర్తిగా జగనన్నను విశ్వసిస్తున్నామని ఆయన పాలన రావాలని ఆయనకు మద్దతుగా ఉంటామని లబ్ధిదారులు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వసంతుల సత్యవతి గృహ సారథులు,కన్వీనర్లు గార్ల జయలక్ష్మి వైఎస్సార్ సీపీ నాయకులు వసంత కృష్ణ, గుజ్జుల లాజరు తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు జగనన్న ప్రభుత్వంలో వచ్చిన లబ్ధిని వివరించారు. వారి గుమ్మంపై జగనన్న నువ్వే నా నమ్మకం స్టిక్కర్లను అంటించారు.

### నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

మండవల్లి: మండలంలోని మూలపేట గ్రామంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఆధ్వర్యంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము) ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే డీఎన్నార్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తారు. సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు.

### వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ నేతకు సన్మానం



గుడివాడటౌన్ (నందివాడ): వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం నందివాడ మండల అధ్యక్షుడిగా ఎంపికైన మేడేపల్లి ఇమాన్యుయేలును ఆదివారం కుదరవల్లి ఆర్‌సీఎం చర్చిలో క్రైస్తవ నాయకులు ఘనంగా సత్కరించారు. వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ విభాగం ఏర్పాటు చేయడం, నందివాడ మండలానికి చెందిన ఇమ్మానుయేల్‌కు మండల అధ్యక్షుడిగా బాధ్యతలు ఇవ్వడం, సీఎం జగన్‌కు క్రైస్తవుల పట్ల ఉన్న ఆప్యాయతను తెలియజేస్తుందని నాయకులు అన్నారు. క్రైస్తవుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఇమ్మానుయేల్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘ నాయకులు గుజ్జుల చైతన్య జ్యోతి, చిన్న ఆశీర్వాదం, జి.సుధాకర్ బాబు, బి.శౌరియ్య, బి.పాల్, ఎం.యోహాన్, సీహెచ్ రఫాయేల్, తదితరులు పాల్గొన్నారు

### 400 మందికి వైద్య పరీక్షలు

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెదపాలపర్రులో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో గ్రామానికిచెందిన చల్లగుళ్ల నాగమల్లేశ్వరరావు దంపతుల జ్ఞాపకార్థం శిబిరాన్ని నిర్వహించారు. కంటి పరీక్షలు, ఇతర వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించిఉచితంగామందులు పంపిణీ చేశారు. హైదరాబాద్, విజయవాడ, భీమవరానికి చెందిన ఆసుపత్రుల వైద్యులు పరీక్షలు చేశారు.

## జగన్‌తోనే మచిలీపట్నానికి మహర్దశ

- వచ్చే నెలలో పోర్టు పనులు ప్రారంభించనున్న సీఎం జగన్
- మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి

గుడ్లవల్లేరు: సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పనితీరుతోనే మచిలీపట్నానికి మహర్దశ పట్టనుందని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. ఆదివారం అంగలూరులో ఎంపీ బాలశౌరితో పాటు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చేతుల మీదుగా రూ.32 లక్షల ఎంపీ నిధులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. తొలుత రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం, జెడ్పీ నిధులు, పంచాయతీ సంయుక్తంగా రూ.16.60 లక్షలతో నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ మచిలీపట్నం 1734లో ఏర్పడిందన్నారు. అలాంటి పట్టణానికి వందల కోట్లతో మెడికల్ కాలేజీని అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందని తెలిపారు. జగన్ హామీ మేరకు బందరు పోర్టును నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్మాణానికి పవర్ ఫైనాన్స్ ద్వారా రూ.4 వేల కోట్లు కూడా మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటికే రూ.500 కోట్లు విడుదల అయినట్లు చెప్పారు. పోర్టు నిర్మాణంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపార అవకాశాలు మెండుగా పెరిగి ఉపాధి అవకాశాలు యువకులకు ఏర్పడనున్నాయని తెలిపారు. ఎస్సీ వర్గానికి చెందిన ఒకొక్కరికీ సీజీసీఎం టీసీ స్కీమ్ కింద రూ.5 కోట్ల వరకూ పరిశ్రమలను నెలకొల్పేందుకు లోన్లను ఇచ్చే అవకాశం ఉందన్నారు. చదువుకున్న అన్ని వర్గాల పేద విద్యార్థులు విదేశీ చదువులకు వెళ్లేందుకు బ్యాంకు లోన్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ లోన్లను సంబంధించి ఎవరైనా తన ఎంపీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చన్నారు. ఎమ్మెల్యే కొడాలి నాని కోరిక మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మరొక రూ.25 లక్షలను మంజూరు చేస్తున్నట్లుగా ఎంపీ ప్రకటించారు. కొడాలి నాని మాట్లాడుతూ జగన్ నాలుగేళ్ల పాలనలో సంక్షేమ, అభివృద్ధికి నిదర్శనమే గ్రామ సచివాలయ వ్యవస్థ అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దుక్కిపాటి శశిభూషణ్, గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, ఎంపీపీ కొడాలి సురేష్, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ సుల్తానా, పీఏసీఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, సర్పంచులు మేడేపల్లి రవికుమార్, కాలిశెట్టి అర్జునరావు, వైఎస్సార్ సీపీ నాయకులు త్రిపురనేని ప్రసాద్, పెన్నేరు ప్రభాకర్, తాళ్లూరి మాధవ్, నిమ్మగడ్డ కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని

### అగ్నిప్రమాదంలో వరికుప్ప దగ్ధం



మొవ్వ: అగ్నిప్రమాదంలో వరి కుప్ప, గడ్డివాము దగ్ధమైన ఘటన మొవ్వలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఫైర్ అధికారి కే శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు.. మొవ్వ గ్రామంలోని గూడపాడు రోడ్డులో నందిపాటి నాగేశ్వరరావుకి చెందిన రెండు ఎకరాల వరి కుప్ప, కారుమూరి బాలకృష్ణకు చెందిన అర ఎకరం గడ్డివాముకి గుర్తు తెలియని వ్యక్తి నిప్పు అంటించారని, ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయిల ఆస్థి నష్టం వాటిల్లిందని వెల్లడించారు. కాగా ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు.

## అర్హులందరినీ ఆదుకోవడమే సీఎం జగన్ లక్ష్యం


- ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని
- పట్టణంలోని బేతవోలులో గడప గడపకు మన ప్రభుత్వం

గుడివాడ టౌన్: కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ప్రతి పేద వాడిని ఆదుకోవాలనేదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయమని బందరు పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక బేతవోలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి వచ్చిన లబ్ధిని వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భర్త చనిపోయిన ఓ మహిళ పెన్షన్ రావాటం లేదంటూ, ఇబ్బందులు పడుతున్నానన్నారు. సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందనివారి వివరాలు ఇవ్వాలని కమిషనర్‌ను ఆదేశించారు. స్వయంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జూన్ నెలలో తప్పకుండా పెన్షన్ వస్తుందని వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ గృహాల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. హౌసింగ్ అధికారులు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వార్డు వలంటీర్లు పాల్గొన్నారు.



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని

# భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



అంగలూరులో ప్రత్యేక ప్రార్థనల్లో ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని

- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- అంగలూరు చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని

గుడ్లవల్లేరు: మండలంలోని అంగలూరు, గుడ్లవల్లేరు, కూరాడలో ఈస్టర్ వేడుకలను ఏసు విశ్వాసులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అంగలూరు సీఎస్ఐ చర్చి పాస్టర్ సాల్మాన్ రాజు ఆధ్వర్యంలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దుక్కిపాటి శశిభూషణ్, గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, ఎంపీపీ కొడాలి సురేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, సర్పంచి మేడేపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కూరాడలో ది ఫెయిత్ వర్షిప్ మినిస్ట్రీస్ చర్చి, గుడ్లవల్లేరు ఆర్సీఎం చర్చిలో ఏసు విశ్వాసులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో ఫాదర్ మ్యాథ్యూ, పాస్టర్ జాన్‌బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: మండలంలోని పెదమద్దాలి గ్రామంలోని సెయింట్ పాల్ సీఎస్ఐ చర్చిలో పాస్టర్ సమ్మంగి కృష్ణపాల్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. జీవము కలిగిన ఏకైక దేవుడు ఏసు క్రీస్తు అని అన్నారు. యేసు క్రీస్తుని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయని అన్నారు. కష్టాల నుంచి సుఖాలను కలుగ చేసేదేవుడు ఏసుక్రీస్తు ఒక్కరే అని అన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు సమ్మంగి సత్యరూపు, కాశీప్రసాద్, దోమతోటి గ్రేసమ్మ, పట్టెం నాంచారయ్య, సోలే కృపమ్మ,కంచర్ల షారోన్‌లు పాల్గొన్నారు.



గుమ్మళ్లపాడులో ఈస్టర్ వేడుకలో ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ, నాయకులు

పెదపూడి(మొవ్వ): క్రీస్తు పునరుత్థానుడై తిరిగి లేచిన పర్వదినం సందర్భంగా ఈస్టర్ వేడుకలను మొవ్వ మండలంలో ఆదివారం పలు ప్రార్ధనా మందిరిల్లో క్రైస్తవ విశ్వాసులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఇందులో భాగంగా పెదపూడి గ్రామంలోని బేతేలు ప్రార్ధనా మందిరంలో మండల కో ఆప్షన్ సభ్యుడు, ఫాదర్ రెవరెంట్ అప్పికట్ల ఇమ్మానియేలు, పాస్టర్ సలోమీల ఆధర్యంలో పార్ధనలు నిర్వహించి, క్రీస్తు మార్గంపై దైవ ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి, యద్దనపూడి, పెదసనగల్లు గ్రామాల్లో క్రీస్తు విశ్వాసులు పాల్గొన్నారు.

మండవల్లి: ఏసుక్రీస్తు సజీవుడై తిరిగి దర్శనమిచ్చిన రోజును పురస్కరించుకుని దైవజనులు ఈస్టర్ పండుగను ఆదివారం మండలంలోని చర్చిల్లో వైభవంగా నిర్వహించారు. మండవల్లి ఆర్సీఎం చర్చిలో ఫాదర్ కిషోర్, కిరణ్ సంఘస్తులకు ఉపదేశ వాక్యాలు వినిపించారు. సర్పంచ్ మెండా ఝాన్సీ, మెండా సురేష్, బొల్లవరపు సామియేలు, బొద్దూరి యేసుదాసు, పెద్ద సంఖ్యలో సంఘస్తులు పాల్గొన్నారు.

**ప్రార్ధనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు**

కైకలూరు: ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఆదివారం ఈస్టర్ పర్వదినం సందర్భంగా శృంగవరప్పాడు, గుమ్మళ్లపాడు, సోమేశ్వరం చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. క్రైస్తవులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డీలు వెల్ఫేర్ డెవలప్‌మంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సైదు గాయత్రి సంతోష, ఎంపీపీ అడవి కృష్ణ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచ్‌లు సైదు వెంకటేశ్వరరావు, ఘంటసాల భాగ్యలక్ష్మి, జయమంగళ కాసులు, ఎంపీటీసీ సభ్యులు ఘంటసాల నాగమణి, బలే నరేష్, మాజీ సర్పంచ్ ఘంటసాల సీతారామాంజనేయులు, సలాది జ్యోతి వెంకన్న, జంగం బుజ్జి, పెనుమాల అంబేడ్కర్, జాన్ విక్టర్, చర్చి ఫాదర్ కొండ జయప్రకాష్ మూర్తిరాజ్, సిద్దాబత్తుల రాజేష్, వెలగపల్లి ఆనంద్, కూరెళ్ల యాకోబు, వాసుపల్లి యహోషువా, పులపర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పెదమద్దాలిలో క్రీస్తు విశ్వాసులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న పాస్టర్ కృష్ణ పాల్



పెదపూడిలో ఈస్టర్ వేడుకలో భక్తులు

## ఆస్పత్రి అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తాం



సభలో మాట్లాడుతున్న ఎంపీ వల్లభనేని బాలశౌరి

గుడివాడటౌన్: గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి అభివృద్ధి విషయంలో నిధులు ఎంత కావాలన్నా తీసుకొచ్చే బాధ్యత తనదని బందరు పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నూతనంగా నిర్మించిన వృద్ధుల వైద్య విభాగం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. వృద్ధులకు ప్రత్యేక వైద్యం అవసరం అనగా రూ.50 లక్షలు నిధులు ఏర్పాటు చేసి తద్వారా వృద్ధులకు ప్రత్యేక వైద్య ఆస్పత్రి ఏర్పాటు చేసిన చరిత్ర ఆయనకే దక్కిందన్నారు. స్థానిక శాసనసభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వర (నాని) ఆస్పత్రి అభివృద్ధి విషయం ప్రస్తావించగా సీఎస్ఆర్ నిధుల నుంచి పరికరాలను అందించామన్నారు. సీఎస్ఆర్ సమావేశం అనంతరం నియోజకవర్గానికి నిధుల అవరం ప్రస్తావించగా రూ.10 కోట్లు సేకరించడం జరిగిందన్నారు. వాటి ద్వారా కిడ్నీ, లివర్ తదితర వ్యాధులకు సంబంధించిన రక్త పరీక్షలకు కావలసిన అధునాతన పరికరాలను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేశామన్నారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రూ 2.50 కోట్లు అందుకు నిధులు మంజూరు చేశామన్నారు. అనంతరం ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన రూ.35 లక్షల విలువ గల లిఫ్టును ఆయన ప్రారంభించారు. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వర (నాని) ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.వి.నారాయణరెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఇంద్రాదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు మండల హనుమంతరావు, గొర్ల శ్రీను, నిర్మల, కాళీ, ఎన్టీఆర్ స్టేడియం వైస్ ప్రెసిడెంట్ పాలేటి శివసుబ్రహ్మణ్యేశ్వర చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

కైకలూరు: ప్రజలు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఆటపాక మెయిన్‌రోడ్ కోదండ రామాలయం వద్ద శ్రీరామనవమి వేడుకలు ముగిసిన సందర్భంగా ఆదివారం జరిగిన భారీ అన్నసమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తుల అన్నసమారాధనలో వడ్డన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు భట్రాజు శివాజీ, నాయకులు రామిశెట్టి బుజ్జి, సింగంశెట్టి రాము, వేల్పూరి ఆదినారాయణ, మోహనరావు, కన్నా రమేష్, వద్లాని సుబ్బారావు, వాడదేవుల వీరాంజనేయులు, చిల్లిముంత రామయ్య, కడిమి రామయ్య పాల్గొన్నారు.